

నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సోమవారం

25 ఆగస్టు 2025 పేజీలు : 08




# రూ. 50 లక్షలు..! ఆర్అండ్‌బీ స్థలం ఆక్రమణ

**చోద్యం చూస్తున్న అధికారులు - ఆక్రమణ తొలగించాలని ప్రజల విజ్ఞప్తి**

**పొదలకూరులో లక్షలాది రూపాయల విలువైన ఆర్అండ్‌బీ స్థలం ఆక్రమణకు గురవుతోంది. పట్టణ నడిబొడ్డున ఆక్రమణ జరుగుతున్న ఆర్అండ్‌బీ అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.**

పొదలకూరు, మేజర్‌న్యూస్ :

పొదలకూరు పట్టణంలో మెయిన్ రోడ్డు పక్కనే జమునా సినిమా హాలు ముందరున్న విలువైన ఆర్అండ్‌బీ స్థలం దురాక్రమణ పాలవుతోంది. గతంలో ఈ ప్రాంతంలో రోడ్డు మార్జిన్ వ్యాపారులు తోపుడు బండ్లు పెట్టుకుని జీవనోపాధి పొందేవారు. అయితే ఆ స్థలంలో పేదలు వ్యాపారం చేసుకొని బతకడం ఇష్టం లేని సినిమా హాల్ యజమాని ఆ స్థలం చుట్టూ కర్రలు కట్టి అక్కడ ఎవరు ప్రవేశించకుండా ఆక్రమించాడు. ఇప్పుడు ఈ స్థలం విలువ దాదాపు రూ.50 లక్షల వరకు ఉంటుంది. పొదలకూరు పట్టణం విస్తరించడంతోపాటు నిత్యం వందలాది వాహనాలు ఈ మార్గంగుండా రాకపోకలు

-మిగతా 2లో





# 'సండేస్ ఆన్ సైకిల్'ను నిర్వహించిన నెల్లూరు పోలీసులు



వివరాలు 8లో

**తెలుగు ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే అతి ముఖ్యమైన పండుగ వినాయక చవితి సందడి మొదలైంది. అన్ని వీధులన్నీ సిద్ధం అవుతున్నాయి. ఉత్సవ కమిటీలు పండుగ ఏర్పాట్లను ముమ్మరం చేశారు.**

# మొదలైన వినాయక చవితి సందడి

నెల్లూరులో జోరుగా ఏర్పాట్లు
భారీ గణనాధుని మండపాల నిర్మాణాలు

శివాజీ సెంటర్, వేదాయపాలెం, బీవీ నగర్, కాపు వీధి, రామలింగాపురం, నిప్పో తదితర సెంటర్లలో భారీగా ఏర్పాట్లు

## కాకాణిని కలిసిన అనిల్



నెల్లూరు, మేజర్‌న్యూస్ : నెల్లూరు డైకస్ రోడ్డులోని తన క్యాంపు కార్యాలయంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డితో మర్యాదపూర్వకంగా ఆదివారం మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు రాజకీయ చర్చలను చర్చించుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ త్వరలో చేపట్టబోయే కార్యక్రమాలపై కూడా కలిసికట్టుగా పోరాటం చేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం.


నేటి దినపత్రిక సూర్య 18 సంవత్సరాలు పూర్తి చేసుకొని 19వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి మా హృదయ పూర్వక శుభాకాంక్షలు

సూరా శ్రీనివాసులురెడ్డి

వైఎస్సార్‌సిపి నాయకులు, పెద్దబ్బీపురం గ్రామం, ఏఎస్ పేట మండలం

నేటి దినపత్రిక సూర్య వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రతికా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకొంటూ ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య 18 సంవత్సరాలు పూర్తి చేసుకొని 19వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి మా హృదయ పూర్వక శుభాకాంక్షలు

సయ్యద్ హబీబ్ బాషా

రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ ముస్లిం మైనార్టీ జనరల్ సెక్రటరీ

ఏఎస్ పేట మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, , ఏ.పి.

నేటి దినపత్రిక సూర్య వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రతికా రంగంలో తనకంటూ.. ఒక ప్రత్యేకతను చాటుకొంటూ .. ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య 18 వసంతాలు పూర్తి చేసుకొని 19వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి, ప్రకటన కర్తలకు మా హృదయ పూర్వక శుభాకాంక్షలు

నాగేశ్వర ప్రసాద్ – ఎం.పి.డి.ఓ. మర్రిపాడు మండలం
గోపీనాధ్ – వైద్యాధికారి, మర్రిపాడు మండలం
కవిత – వ్యవసాయాధికారి, మర్రిపాడు మండలం
సాయి కిరణ్ – ఆర్ఐ, మర్రిపాడు మండలం

నేటి దినపత్రిక సూర్య వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రతికా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకొంటూ ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య 18 సంవత్సరాలు పూర్తి చేసుకొని19వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి మా హృదయ పూర్వక శుభాకాంక్షలు

ఎస్‌కె. హనీఫ్ ఎఫ్.ఎ. – అల్లంపాడు గ్రామం
ఎం. తిరుపతయ్య ఎఫ్.ఎ. – బూదవాడ గ్రామం
బి. సౌజన్య ఎఫ్.ఎ. – చాబోలు గ్రామం
పి. సుధాకర్ ఎఫ్.ఎ. – ఏపిలగుంట గ్రామం
డి. వెంకట సుబ్బయ్య ఎఫ్.ఎ. – కంపసముద్రం గ్రామం
ఎం. తిరుపతి ఎఫ్.ఎ. – రామానాయుడుపల్లి
ఎస్‌కె. కాలేషా ఎఫ్.ఎ. – నందవరం గ్రామం
సిహెచ్. దొరసానమ్మ ఎఫ్.ఎ. – తిక్కవరం గ్రామం
ఆవుల శ్రీధర్ ఎఫ్.ఎ. – నాగినేనిగుంట గ్రామం
జి. వెంకటేశ్వర్లురెడ్డి ఎఫ్.ఎ. – సింగనపల్లి గ్రామం

మర్రిపాడు మండలం, శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా

# వెంకయ్య స్వామికి పట్టువస్త్రాల సమర్పించిన సోమిరెడ్డి దంపతులు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలం గొలగమూడిలో జరుగుతున్న భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి 43వ ఆరాధనోత్సవాల్లో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, జ్యోతమ్మ దంపతులు పాల్గొన్నారు. ఆలయ ఈఓ బాలసుబ్రహ్మణ్యం, కమిటీ సభ్యులు సంప్రదాయ మర్యాదలతో దంపతులకు ఘన స్వాగతం పలికారు. గ్రామస్తులు భారీ గజమాలతో ఎమ్మెల్యే దంపతులను ఆహ్వానించారు. సోమిరెడ్డి కుటుంబ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించిన సోమిరెడ్డి, వెంకయ్యస్వామి రథోత్సవానికి శ్రీకారం చుట్టారు. ఆలయ మర్యాదల ప్రకారం దంపతులకు సత్కారం జరిగింది. ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ.. భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి ఆశీస్సులతోనే పట్టువస్త్రాలు సమర్పించే భాగ్యం కలిగిందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలని, ప్రజలందరికీ మంచి జరగాలని స్వామివారిని ప్రార్థించామన్నారు. ఆశ్రమం ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు కొనసాగుతుండటం ఎంతో అభినందనీయం అన్నారు. ఆశ్రమ పాఠశాలలో 500 మంది విద్యార్థులు ఉచితంగా చదువుతున్నారని, త్వరలో జూనియర్ కళాశాల ప్రారంభించే సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. మన సర్వేపల్లి నియోజకవర్గంలోనే వెంకయ్యస్వామి ఆశ్రమం ఉండటం తన అదృష్టం అని అన్నారు.





# 'సండేస్ ఆన్ సైకిల్'ను నిర్వహించిన నెల్లూరు పోలీసులు





**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు జిల్లా ఎస్పీ ఆదేశాలతో నెల్లూరు పోలీస్ పెరేడ్ మైదానంలో ఆదివారం సండే ఆన్ సైకిల్ అనే కార్యక్రమాన్ని 'ఫిట్ నెస్ కి డోస్–ఆదా గంట రోజ్' అనే నినాదంతో సామూహిక యోగాసనాలు, సైకిల్ ర్యాలీ నిర్వహణ నెల్లూరు పోలీసులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు హెచ్ సి మురళి సైకిల్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. సైకిలింగ్ మరింత సహజ సిద్ధమైన వ్యాయామని ప్రతిరోజు కనీసం 30 నిమిషాలు సైకిల్ తొక్కడం ద్వారా శరీరానికి అవసరమైన వ్యాయామం లభిస్తుందని, తద్వారా గుండె సంబంధిత వ్యాధులు, ఉబ్బకాయం, మధుమేహం వంటి అనేక రకాల సమస్యలను నివారించవచ్చన్నారు. సైక్లింగ్ ద్వారా పర్యావరణానికి హాని కలగదని అదేవిధంగా శరీరం చురుగ్గా, మనసు సైతం ప్రశాంతంగా ఉంటుందని తెలియజేశారు. ప్రతిరోజు కనీసం గంట సమయం ప్రత్యేకంగా కేటాయించి నడక, యోగ, లేదా ఇతర వ్యాయామాలు చేయడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, సైక్లింగ్ చేయడం మరియు వ్యాయామం అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన శరీరం, సుస్థిరమైన మనసు, సంతోషకరమైన జీవన శైలిని పొందవచ్చునని, అంతేకాకుండా ప్రతి ఒక్కరు తమ రోజు వారి జీవితంలో కనీసం ఒక భాగాన్ని శారీరక వ్యాయా మానికి కేటాయించాలని అది వ్యక్తిగత ఆరోగ్యం మాత్రమే కాకుండా కుటుంబానికి మేలు చేస్తుందని యోగా గురువు తెలియజేశారు. అనంతరం యోగా గురువు పోలీస్ అధికారులు, సిబ్బంది చేత అపానవాయు ముద్ర, ప్రణాయామం, చిన్మయ ముద్ర, జ్ఞానముద్ర, నమస్కార ముద్ర, ప్రార్థనలతో ప్రారంభించి సామూహిక యోగాసనాలు చేయించారు. కార్యక్రమంలో ఎస్బి డిఎస్పి శ్రీనివాసరావు, మహిళా స్టేషన్ డిఎస్పి కెసిహెచ్ రామారావు, సిసిఎస్, పిసిఆర్, డిసిఆర్బి సిఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.


## రూ.50 లక్షల ఆర్అండ్‌బీ స్థలం ఆక్రమణ

*(మొదటి పేజీ తరువాయి)*




సాగిస్తుంటాయి. జమున సినిమా హాల్ సమీపంలో వ్యాపారాలు విస్తరిస్తున్నాయి. దుకాణాలకు వచ్చే కొనుగోలుదారులతో ఈ ప్రాంతం రద్దీగా ఉంటోంది. ఇక్కడికి వచ్చే వాహనదారులు టూ వీలర్స్ పెట్టుకునే స్థలం లేక ఒక్కో సమయంలో రోడ్డు మీదనే పార్కింగ్ చేయాల్సి వస్తుంది. దీనికితోడు సినిమా హాల్ నిర్వాహకులు అక్కడ దుకాణాల సముదాయం ఏర్పాటు చేశారు. దానికి కూడా పార్కింగ్ సౌకర్యం లేదు. దీంతో తరచూ ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. కాబట్టి ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి లక్షలాది రూపాయల విలువైన స్థలాన్ని ఆక్రమణ చెర నుంచి విడిపిస్తే ఈ స్థలాన్ని పార్కింగ్‌గా వినియోగించుకోవచ్చని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులను కలిసిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులతో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. ఆదివారం తిరుపతిలోని వారి నివాసానికి చేరుకున్న ప్రశాంతమ్మను నాని దంపతులు సాదరంగా ఆహ్వానించారు. శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై వారు చర్చించారు.

## ఘనంగా డాక్టర్ చిల్లూరు దంపతుల వివాహ వార్షికోత్సవం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి మెంబర్, ఆత్మకూరులో ప్రముఖ చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, మంజూషా వివాహ వార్షిక మహోత్సవ వేడుకలను నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానుల ఆనందోత్సాహాలమధ్య అత్యంత ఘనంగా జరుపుకున్నారు. పలువురు నాయకులు, అభిమానులు డాక్టర్ ఆదిశేషయ్య, మంజూషా దంపతులను శాలువాలు, పుష్పగుచ్ఛాలు, స్వీట్లు తదితరాలతో ఘనంగా సన్మానించి వివాహ వార్షిక మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ ఆదిశేషయ్య ఆత్మీయ అభిమాని రవిమున్నా, బి.చిరువెళ్ళ సర్పంచ్ బొలిగర్ల వెంకటేశ్వర్లు, బంకా వెంకటేశ్వర్లు, వేము శ్రీనివాసులు, మహిమలూరు శ్రీనివాసులు, జనార్ధన్, యాకసిరి కొండయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, డాక్టర్ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని చిల్లూరు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆత్మకూరు విద్యార్థికి డీఎస్సీలో జిల్లా ద్వితీయ స్థానం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరుకు చెందిన కె.దినేష్ 2025 మెగా డీఎస్సీలో పరీక్షకు హాజరై జిల్లా ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నాడు. ఆయన అత్యంత ప్రతిభ చూపి సెకండరీ గ్రేడ్ టీచర్ ఎంపిక కోసం రాసిన పరీక్షలో 94.41 శాతం మార్కులు సాధించారు. దినేష్ తల్లిదండ్రులు వెంకటసుబ్బయ్య, పద్మావతి కాగా.. వారు ఆత్మకూరులోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ప్రాసెస్ సర్వర్‌గా పని చేస్తున్నారు. సాధారణ కుటుంబానికి చెందిన దినేష్ అత్యంత ప్రతిభ, విజ్ఞానం కలిగి అధిక పోటీ కలిగిన డీఎస్సీ పరీక్షలో 94.41శాతం మార్కులు సాధించి జిల్లాలోనే రెండవస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. తన ప్రతిభతో దినేష్ ఉపాధ్యాయుడుగా నియమితులై పవిత్రమైన బోధనా వృత్తిలో ప్రవేశించనున్నారు. దినేష్ తన తల్లిదండ్రులు, న్యాయమూర్తులు తదితర ప్రోత్సాహంతో ఈ ర్యాంకు సాధించగలిగాడు. డీఎస్సీ పరీక్షలో జిల్లాలోనే ద్వితీయస్థానం పొందిన దినేష్‌ను పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు అభినందించగా ఆయన తల్లిదండ్రులు హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు సర్కిల్ పరిధిలో వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయదలచినవారు తప్పకుండా తమ వద్ద అనుమతి పొందాలని ఇన్ చార్జ్ సిఐ వేమారెడ్డి పేర్కొన్నారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయాలంటే ముందుగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొని అనుమతులు పొందాలని ఆయన పేర్కొన్నారు. విగ్ర హాల ఏర్పాటుకు కమిటీ ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. వినాయక ఉత్సవాల సందర్భంగా ఎలాంటి వివాదాలు, అవాంఛనీయ సంఘటనలు లేకుండేలా చూసుకోవాలని ఆయన కోరారు. విగ్రహాలను ఏర్పాటు చేసే మండపాలవద్ద డిజెలు, అశ్లీల నృత్యాలు, రికార్డింగ్ డ్యాన్సులు ఏర్పాటు చేయరాదని ఆయన సూచించారు. అలాంటి ప్రదర్శనలు ఏర్పాటు చేస్తే చర్యలు కఠినతరంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని వేమారెడ్డి సూచించారు. సమావేశంలో ఆత్మకూరు ఎస్ఐ షేక్ జిలానీ పాల్గొన్నారు.

# స్వచ్ఛాంధ్ర అందరి సమిష్టి లక్ష్యం కావాలి

## కార్మికుడుగా మారిన కౌన్సిలర్ - ఆయన రూటే సపరేటు





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆదేశాలు, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపు మేరకు అందరూ సమిష్టి బాధ్యతగా స్వచ్ఛాంధ్ర సాధనకు కృషి చేయాలని ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా భాస్కర్‌రెడ్డి తాను ప్రాతినిధ్యం వహించే 20వ వార్డు పరిధిలో తానే ఒక కార్మికుడుగా మారి చీపురుపట్టి వీధులను శుభ్రం చేయడంతోపాటు పార చేతబట్టి కాలువలను శుభ్రం చేశారు. స్వయంగా స్ప్రేయర్‌ను తనవీపుకు తగిలించుకొని దోమల నివారణ మందును పిచికారి చేశారు. ఆయన ఏది చేసినా ప్రత్యేక తరహాలో ఉంటుంది. ఆయన వైసిపి కౌన్సిలర్‌గా గెలుపొందినా.. అప్పట్లో మున్సిపాలిటీలో వైసిపి పాలకవర్గం ఉన్నా.. రెబల్ కౌన్సిలర్‌గా మారి అనేక తప్పిదాలను ప్రశ్నించడం, బైఠాయించడం జరుగుతుండేది. తమ వార్డు పరిధిలో రేషన్ సరుకులు సక్రమంగా ఇవ్వకున్నా, వీధులు, కాలువలు శుభ్రంగా లేకు న్నా తీవ్రంగా స్పందిస్తుంటారు. ఆ ప్రాంత ప్రజల సమస్యల పట్ల కూడా స్పందిస్తుంటారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఆయన తెలుగుదేశం గూటికిచేరుకొని మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి సన్నిహితుడుగా మారాడు. అయినా మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో మాత్రం ప్రతి అంశాన్ని ఎత్తిచూపుతూ ప్రశ్నవర్షం కురిపిస్తుంటారు. ఆయన రూటే సపరేటు అని అందరూ వ్యాఖ్యానిస్తుంటారు. కాగా తాజాగా తమ వార్డు పరిధిలో కార్మికుడుగా మారి పారిశుధ్య పనులు తానే స్వయంగా చేయడంతోపాటు ఆయన ప్రసంగిస్తూ.. వార్డు పరిధిలోని ప్రజ లంతా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించా లని, చెత్తా చెదారాలను ఎక్కడబడితే అక్కడ వేయకుండా మున్సిపల్ వాహనాలకు అందించా లని, స్వచ్ఛాంధ్ర సాధన లక్ష్యంగా అందరూ భావించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు టిడిపి అధ్యక్షుడు, పట్టణ టిడిపి సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు నాగులూరు చిన్నబ్బయ్య, నాగులూరు శ్రీనయ్య, మొహ్మద్ సాధిక్ హుస్సేన్, శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ చిన్నా, సచివాలయ సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దేపూరులో ఘనంగా భగవాన్ వెంకయ్యస్వామి ఆరాధనోత్సవం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం దేపూరులో ఉన్న శ్రీశ్రీశ్రీ భగవాన్ వెంకయ్యస్వామి ఆలయంలో ఆదివారం 35వ ఆరాధనోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు గావించారు. ఈ ఆరాధనోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా భక్తిశ్రద్ధలతో నిర్వంచారు. ఉదయం 4 గంటలకు సుప్రభాతం, 5గంటలకు స్వామి వారికి పాలాభిషేకం, 5.30గంటలకు పూల అలంకరణ, 6గంటలకు భగవాన్ వెంకయ్యస్వామి వారి సహస్ర నామావళి, 6.30 గంటలకు స్వామివారి అగ్నిహెూత్రం, 7.30 గంటలకు కర్పూరహారతి, తీర్థ వినియోగం, 11 గంటలకు స్వామివారి అష్టోత్తర నామావళి, 12గంటలకు తీర్థ వినియోగం, 12.30గంటలకు అన్నప్రసాదవితరణం, సాయంత్రం 6గంటలకు పూజా నైవేద్యం, కర్పూర హారతి, రాత్రి 8 గంటలకు అన్నప్రసాదం కార్యక్రమాలు నిర్వహించగా వేలాదిగా దేపూరుతో సహా సమీప గ్రామాల నుండి భక్తులు పాల్గొన్నారు. రాత్రి 10 గంటలకు శ్రీకాంత్ గురువు ఆధ్వర్యంలో దేపూరు భజన బృందంచే పండరి భజన కార్యక్రమం నిర్వహించారు. అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమం కూడా నిర్వహించారు. తెల్లవారుజామున శ్రీశ్రీశ్రీ భగవాన్ వెంకయ్యస్వామి వారి గ్రామోత్సవాన్ని భాజా భజంత్రీలు, బాణాసంచా మోతలతో అత్యంత కోలాహలంగా




నిర్వంచగా గ్రామస్థులు నైవేద్యాలు సమర్పించారు. భక్తులు విరివిగా ఈ ఆరాధనోత్సవంలో పాల్గొని స్వామివారిని సందర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా దివంగత తన్నీరు సీతారత్నమ్మ జ్ఞాపకార్థం ఆమె భర్త కొండయ్య, కుమారులు నిర్మించిన వాటర్‌ప్లాంటును గ్రామ ప్రముఖులు నాయుడు భాస్కరనాయుడు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ రావిళ్ళ వెంకటేశ్వర్లునాయుడు, కొల్లా ఆదిశేషయ్య, పెంచల నాయుడు, తూమాటి శేషయ్య, దొడ్ల సుమన్, కొమ్మి తిరుపతినాయుడు, రావిళ్ళ ఆదిశేషయ్య, తూమాటి తిరుపతినాయుడు, వీరపునేని సురేంద్ర, అశేష భక్తజనం పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలకు తరలిన ఆత్మకూరు నాయకులు, కార్యకర్తలు




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** భారతకమ్యునిస్ట్ పార్టీ (సిపిఐ) రాష్ట్ర మహాసభలు ఒంగోలులో జరుగనుండగా శనివారం ఆత్మకూరు నుండి సిపిఐ కార్యదర్శి యామాల మధు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు. 23, 24, 25 తేదీల్లో మహా సభలు జరుగనుండగా 23న బహిరంగసభ జరుగుతుందని మధు పేర్కొన్నారు. మహాసభల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల మీద చర్చిస్తారని, భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తారని ఆయన తెలిపారు. నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చాక విద్యుత్ స్మార్ట్‌మీటర్ల పేరుతో ప్రజలపై గుదిబండ మోపుతున్నారన్నారు. స్మార్ట్‌మీటర్లను వ్యతిరేకించకుంటే భవిష్యత్తులో వినియోగదారులు అత్యంత ఇబ్బందికరపరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని మధు పేర్కొన్నారు. తాము మహాసభల్లో పాల్గొనేందుకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసుకొని వెళుతున్నామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి జంగం నాగరాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి హజరత్తయ్య, మాలకొండయ్య, ఎన్.కొండయ్య, రమణయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు వరాహస్వామి జయంతి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఆది వరాహక్షేత్రమైన తిరుమల లోని శ్రీ భూ వరాహస్వామి వారి ఆలయంలో సోమవారం వరాహ జయంతి జరుగనుంది. ఇందులో భాగంగా ఉదయం కలశ స్థాపన, కలశ పూజ, పుణ్యాహవచనం చేస్తారు. ఆ తరువాత పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరి నీళ్లు, వివిధ రకాల పండ్లతో తయారుచేసిన పంచామృతంతో వేదోక్తంగా మూలవర్లకు ఏకాంతంగా అభిషేకం నిర్వహిస్తారు. కలియుగ వైకుంఠంగా బాసిల్లుతున్న తిరుమలలో అగమ శాస్త్రం ప్రకారం ప్రతి సంవత్సరం శ్రీవరాహ స్వామి జయంతిని టిటిడి ఘనంగా నిర్వహిస్తోంది. స్థలమహత్యం ప్రకారం తిరుమలలో తొలి పూజ, తొలి నివేదన శ్రీ వరాహస్వామి వారికే చేస్తారు. భక్తులు ముందుగా శ్రీభూ వరాహస్వామి వారిని, ఆ తరువాత శ్రీవారిని దర్శించుకోవడం ఆచారం. స్థితి కారుడైన మహావిష్ణువు లోక కల్యాణం కోసం వరాహ స్వామి వారి అవతారమెత్తి హిరణ్యాక్షుని సంహరించి భూదేవిని రక్షించినట్లు పురాణాల ద్వారా తెలుస్తోంది.

# ఘనంగా జర్నలిస్ట్ నేత జన్మదినోత్సవ వేడుకలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరుకు చెందిన సీనియర్ జర్నలిస్ట్, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షుడు, ఎల్ఆర్‌పల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మెన్, శ్రీరామానాట్యమండలి అధ్యక్షుడు సోమా వెంకటసుబ్బయ్య జన్మదినోత్సవ వేడుకలను ఆదివారం అభిమానులు, జర్నలిస్టులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రలు, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధుల మధ్య అత్యంత కోలాహలంగా జరుపుకున్నారు. ఆయన అందరి మధ్య జన్మదినోత్సవ కేక్‌ను కట్ చేసి పంచిపెట్టగా, అందరూ ఆయనకు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వివిధ ప్రజాసంఘాల నేతలు సోమాను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో విలశిల్లాలని వారు ఆకాంక్షించారు. తెలుగుదేశం పట్టణ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు నాగులూరు చిన్నబ్బయ్య, కోశాధికారి ఒంటూరు మల్లికార్జునలు ఆయనను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండల నాయీబ్రాహ్మణ సంఘ నాయకుడు, మండల సొసైటి మాజీ అధ్యక్షుడు, పెంచలకోన లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఫెస్టివల్ కమిటీ మెంబర్, టీడీపీ సాంస్కృతిక విభాగం కార్యదర్శి కిన్నెర నరశింహరావు.. వెంకటసుబ్బయ్యను శాలువా, పుష్పగుచ్ఛంలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం నాయకులు తుమ్మల చంద్రారెడ్డి, కేతా విజయభాస్కరరెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, పలువురు నాయకులు, వందలాదిమంది జర్నలిస్ట్ సంఘ నాయకులు, జర్నలిస్టులు, వైద్యులు, న్యాయవాదులు, పలువురు ప్రజా ప్రతినిధులు, ఏపి కాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు, కాట్వా నియోజకవర్గ నాయకులు, ఆయనకు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 37 సంవత్సరాలుగా జర్నలిస్ట్‌గా కొనసాగుతూ ప్రజాసంక్షేమం, ప్రజాసమస్యల పరిష్కారం లక్ష్యంగా కొనసాగుతూ జర్నలిస్ట్ సంఘ నాయకుడుగా జర్నలిస్టుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు, ప్రయత్నాలు చేస్తున్నారని, ఔత్సాహిక కళాకారుడుగా తన స్నేహితులతో శ్రీరామా నాట్య మండలి స్థాపించి 225 నాటక ప్రదర్శన



లిచ్చి దాదాపు 171 మంది వృద్ధ కళాకారులకు పెన్షన్లు మంజూరు చేయించి కళాకారుల సంక్షేమానికి విశేషంగా కృషి చేస్తున్నారని, ప్రాథమిక పాఠశాల చైర్మెన్‌గా ఎంపికై ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలగా



అప్‌గ్రేడ్ చేయించి ఆ స్కూలు అభివృద్ధికి, మౌళిక వసతుల కల్పనకు ప్రత్యేకంగా కృషి చేసి ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మెన్‌గా కొనసాగుతూ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అనేక ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారంతా కొనియాడుతూ వెంకటసుబ్బయ్య సేవలు జర్నలిజంలో, కళారంగంలో, విద్యారంగంలో కొనసాగాలని వారు ఆకాంక్షించారు.

# మట్టి ప్రతిమలను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

## మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, వినాయక చవితి పర్వదినాన్ని కాలుష్య రహిత వినాయక ప్రతిమలతో జరుపుకోవాలని నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని పప్పుల వీధినందుగల పాండురంగ అన్నదాన సమాజంలో కొండ ప్రవీణ్ శంకర్ చారిటబుల్ ట్రస్ట్, మాజీ నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ మిత్రమండలి సంయుక్త ఆధ్వర్యంలో మహిళలకు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసే కార్యక్రమానికి వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర పౌర సరఫలాలు శాఖ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈనెల 27న జరుపుకోనున్న వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని కోరారు. కొండా ప్రవీణ్ శంకర్ చారిటబుల్ ట్రస్ట్, ముక్కాల ద్వారకానాథ్ మిత్రమండలి సంయుక్తంగా పెద్ద ఎత్తున మహిళలకు మట్టి వినాయకుని ప్రతిమలను అలాగే పసుపు కుంకుమలతో కూడిన చీరలను అందించడం అభినందనీయమన్నారు. ఆ గణేశుని ఆశీస్సులు నెల్లూరు ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నెల్లూరు అధ్యక్షులు శ్రీధర్, మెడికల్ అధ్యక్షుడు ప్రదీప్, కన్యకా పరమేశ్వరి మాజీ చైర్మన్ శ్రీరామ్ సురేష్, జ్యోతి ప్రసాద్, సుధాకర్, ఐతా భాస్కర్, వీర, తులసి శ్రీకళ,గంగిశెట్టి రాధా, 6వ వార్డు విజయలక్ష్మి, వీర, లయన్స్ క్లబ్ సభ్యులు, 6వ వార్డు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినాయక చవితి మండపాలకు అనుమతులు తప్పనిసరి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వినాయక చవితి శుభ సందర్భంగా ఈనెల 27వ తేదీన ప్రారంభమయ్యే గణేష్ నవరాత్రులకు వినాయక మండపాలను ఏర్పాటు చేసేవారు అనుమతులు తప్పక తీసుకోవాలని కలిగిరి సీఐ వెంకటరమణ వింజమూరు ఎస్సై వీర ప్రతాప్‌లు తెలిపారు స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే వ్యక్తులు వెబ్సైట్లో గణేష్ ఉత్సవ 2025 అనుమతి పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుదారుని పేరు చెరవాణి నంబరు ఈమెయిలు చిరునామా అసోసియేషన్ లేదా కమిటీ పేరు మండపం ఏర్పాటు స్థలం విగ్రహం ఎత్తు మండపం ఎత్తు సబ్ డివిజన్ ఏ పోలీస్ స్టేషన్ పరిధి ఉత్సవ కమిటీ సభ్యులకు ఫోన్ నంబర్లు నిమజ్జనం తేదీ సమయం వాహన వివరాలు పూర్తిచేసి దరఖాస్తును సమర్పించాలని తెలిపారు. పోలీసుల అనుమతి లేకుండా విగ్రహాలు మండపాలు పందిర్లు ఏర్పాటు చేయకూడదని తెలిపారు డిజేలు అధిక శబ్దం వచ్చే సౌండ్ సిస్టంలు ఉపయోగించరాదన్నారు వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకున్న వారికి క్యూ ఆర్ కోడ్ ఓపెన్ అవుతుందని సదర్ కోడ్‌ను డౌన్లోడ్ చేసుకుని ప్రింట్ తీసి మండపం వద్ద తప్పనిసరిగా ఉంచాలన్నారు. అలాగే మండపాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ప్రజలందరూ శాంతియుతంగా వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని అలాగే శాంతి భద్రతల విషయంలో పోలీసులకు సహకరించాలని వారు కోరారు నియమ నిబంధనలను పాటించక విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ధాన్యంను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి : రైతు సంఘం



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండల 3వ రైతు మహాసభ ఆదివారం ఎంపీడీఓ కార్యాలయం గెస్ట్ హౌసింగ్ ప్రాంగణంలో జరిగింది. ఈ మహాసభకు రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంకయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెట్టడం పెట్టడం లేదని జిల్లాలో అనేక చోట్ల వరి కోతలు మొదలు అయినాయి కనీసం ప్రభుత్వం కానీ, అధికారులు కానీ రైతుల గురించి పట్టించుకోవడం లేదన్నారు. రైతులు కనీస మద్దతు ధర కోసం పోరాడటం చేయాలన్నారు. యూరియా అందించడంలో కానీ, రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. రైతాంగం ఐక్య ఉద్యమాలు చేసి సమస్యలు పరిష్కరించూ కోవాలన్నారు. అనంతరం 9మందితో రైతు సంఘం మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. రైతు సంఘం మండల అధ్యక్షుడుగా అల్లంపాటి నరసింహ రెడ్డి, కార్యదర్శిగా ఎస్కే సత్తార్‌లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లక్కు ప్రసాద్, సీఐటీయు అనంతసాగరం మండల కార్యదర్శి అన్వర్ బాషా, రైతు సంఘం మండల నాయకులు గాడి సుధాకర్, ఉప్పలపాడు మస్తాన్, తిరుపతి నాయుడు, సుబ్బారెడ్డి, మల్లెం కొండయ్య, రాజయ్య, నరసింహులు, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సోమశిలలో ఘనంగా వెంకయ్య స్వామి ఆరాధన


**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** సోమశిల, అనంతసాగరం, చిలకలమర్రి, పడమటి ఖమ్మంపాడు గ్రామాలలో ఆదివారం వెంకయ్య స్వామి ఆరాధన ఘనంగా జరిగినది. ఈ సందర్భంగా వెంకయ్య స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. రాత్రి సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని వెంకయ్య స్వామి ఆశీస్సులు పొందారు. సోమశిల గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జంజం నారాయణ, తెలుగుదేశం పార్టీ డాక్టర్ సెల్ కార్యదర్శి డాక్టర్ వెంకట్రావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సోమశిల మాజీ ఎంపీటీసీ యోగు పెంచలయ్య, గ్రామ తెలుగుదేశం నాయకులు దేవుడు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా చేజర్ల మహేష్ బాబు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా జనరల్ సెక్రటరీగా చేజర్ల మహేష్ బాబును నియమించారు. ఈ మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పార్లమెంటు సభ్యులు ఆర్.కృష్ణయ్య హైదరాబాదులోని బీసీ భవన్లో ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. నెల్లూరు జిల్లాలో బీసీ సంక్షేమ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జాతీ యప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ పద్మజా యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నంగి రమణయ్య, మహిళా అధ్యక్షురాలు రజిని, జిల్లా ప్రధాన కార్యదర్శి సుష్మా, ఉడతా శైలజ, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాయల్ క్యాప్స్ జిల్లా మహిళ అధ్యక్ష, నగర అధ్యక్షురాలుగా బసిశెట్టి శైలజ, పసుపులేటి సునీత

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రాయల్ కాప్స్ నెల్లూరు జిల్లా మహిళా అధ్యక్షురాలుగా బసిశెట్టి శైలజను నియమించారు. ఈ మేరకు రాయల క్యాప్స్ వ్యవస్థాపక అధ్యక్షురాలు బోల్లా మల్లీశ్వరిదేవి నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. నెల్లూరు నగర అధ్యక్షురాలిగా పసుపులేటి సునీతకు బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా నూతనంగా పదవులు పొందిన శైలజ, సునీతలు మాట్లాడుతూ.. పేద మధ్యతరగతి బలిజ సామాజిక వర్గానికి సంబంధించిన బాల బాలికలకు ఉన్నత విద్యను అందించడంతో పాటు ఆర్థికంగా తమ వంతు చేయూత అందించడమే తమ లక్ష్యమ న్నారు. రాయల్ క్యాప్స్ సంస్థను బలోపేతం చేస్తామన్నారు.

## వైభవంగా అచ్చమాంబ పొంగళ్ళు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని పొంగూరు మాలిచేలో వెలసిన అచ్చమాంబ ఆలయం వద్ద ఆదివారం భక్తులు పొంగళ్ళు పొంగించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు ఉపవాసాలు ఉండి పొంగళ్ళు పొంగించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కోర్కెలు తీర్చే కల్పవల్లిగా నెలకొన్న ఈ ఆలయం వద్దకు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయం వద్దకు వచ్చినటువంటి భక్తులకు ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.

## వినాయక చవితికి మండపాలు సిద్ధం

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** ఈనెల 27వ తేదీన వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని అనంతసాగరం మండలంలో గ్రామాలలో వినాయక చవితి మండపాలను కార్యనిర్వహకులు సిద్ధం చేస్తున్నారు. మండపాలకు పందిర్లు వేసి అలంకరంగా తీర్చిదిద్దుతున్నారు. 26వ తేదీన కలవాయి మండలం నుంచి గణనాధుని తీసుకొచ్చి మండపాలలో కొలువు తీరుస్తారు. మూడు రోజులపాటు వినాయక చవితి ఉత్సవాలు కార్యనిర్వాకులు నిర్వహించనున్నారు. గ్రామాలలో వినాయక చవితి ఉత్సవాల సందడి మొదలైనది.

# పర్యావరణం పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

- పర్యావరణాన్ని కాపాడటం పౌరులుగా మన బాధ్యత
- జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని సత్యవతి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని ట్రంక్ రోడ్డు స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ వెంకట రమణ షాపి, శ్రీ శ్రీ ఏజెన్సీ, ఆంధ్ర ప్రదేశ్ పేపర్‌ల మర్చంట్ అసోసియేషన్‌ల సౌజన్యంతో వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. అదివారం స్థానిక వెంకటరమణ షాపీ నందు ఎనిమిదివేల విగ్రహాలను నగరంలోని పలు పాఠశాల విద్యార్థులకు పంపిణీని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవతి, నెల్లూరు ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, యూరాలజిస్ట్ డాక్టర్ మోహన్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవతి మాట్లాడుతూ.. పర్యావరణం పౌరుల బాధ్యత దీనిని భావి భారత పౌరులకు ఇప్పటినుంచి నేర్పించే విధంగా అధినేత శ్రీనివాసరావు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. మట్టిలో సులభంగా కరిగేమట్టి వినాయక విగ్రహాలను తమ ఇంటిలోనే కుండీలలో నిమజ్జనం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అలాగే వ్యవసాయానికి, పర్యావరణానికి ఇబ్బంది కలిగించని వస్తువుల్ని వాడాలని, అవాంచిత రసాయనాల పదార్థాల వాడుకతో మానవుని జీవిత ప్రమాణాలు దెబ్బతింటాయన్నారు. ఈ సందర్భంగా ఒక మొక్క వినాయకుని ప్రతిమ పూజా ద్రవ్యాలతోపాటు పూల కుండీలో నాటితే కేంద్ర ప్రభుత్వ జల జీవన మిషన్ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు అందరూ మొక్కలను నాటలని తెలిపారు. అనంతరం నెల్లూరుకు చెందిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త యూరాలజిస్ట్ డాక్టర్ మోహన్ రాజు మాట్లాడుతూ.. భారతదేశంలో ప్రథమ పూజా గణనాథుడికి వినాయక చవితి ఉత్సవాలు ఆధ్యాత్మిక దేశభక్తి సంఘటితంగా పనిచేస్తుందన్నారు. స్వాతంత్రోద్యమంలో బాలగంగాధర్ తిలక్ సామూహిక వినాయక చవితి ఉత్సవాలను ఏర్పాటు చేసి సామాజిక స్వాతంత్ర్య సంఘటిత చైతన్యం తెచ్చారన్నారు. పర్యావరణం పై అవగాహన పెంచేందుకు మట్టి వినాయక విగ్రహాలను గత ఎనిమిది సంవత్సరాలుగా నెల్లూరు నగరంలోపంపిణీ నిర్వహిస్తున్నట్లు శ్రీశ్రీ ఏజెన్సీ అధినేత శ్రీపతి శ్రీనివాసరావు పేర్కొన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుల ఆకాంక్షలు తీర్చే విధంగా ఈ సంవత్సరం పలు పాఠశాలలు, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో పర్యావరణ అభిలాషలకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

## మాజీ మంత్రి కాకాణి క్షేమం కోరుతూ.. ప్రార్థన



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర మాజీ మంత్రి, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి 85 రోజులపాటు జిల్లా కేంద్రం కారాగారంలో ఉండి బెయిల్ పై విడుదల సందర్భంగా సంతోషాన్ని వ్యక్తం చేస్తూ మరోవైపు ఆయన క్షేమంగా ఉండి రాజకీయాల్లో మరింతగా రాణించాలని ఆకాంక్షిస్తూ ఆదివారం మండల కేంద్రం జామియా మసీదు నందు అల్లాకు ప్రార్థన కార్యక్రమాలు జరిగినాయి. సర్వేపల్లి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ రహీం, స్థానిక మైనార్టీ నాయకులు, ఎంపీటీసీ సభ్యులు షేక్ నవీద్ బాషా సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. తమ నాయకుడు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. అల్లా కృప ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థన చేసి అల్లాను వేడుకున్నారు. మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి, సర్వేపల్లి శాసనసభ్యులుగా కాకాణి గోవర్ధన్ రెడ్డి కావాలని అల్లాను ప్రార్థించారు. అనంతరం ఎంపీటీసీ సభ్యులు నవీద్ భాషా మాట్లాడారు. కరోనా కష్టకాలంలో ఎంతోమంది పేదలకు ఆయన సేవలు అందించారని ఎంపీటీసీ సభ్యులు అన్నారు. పేదల కడుపు నింపిన నాయకుడిగా కాకాణి ఉన్నారని తెలియజేశారు. అదేవిధంగా ముస్లింలకు సంబంధించిన స్మశాన వాటికను అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో డాక్టర్ కాకాణి మంత్రిగా ఉన్నప్పుడు ఈద్గా మైదానం మౌలిక సదుపాయాలకు నోచుకుందని ఎంపిటిసి సభ్యులు అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కాకాణి నాయకత్వంలో పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు షమ్ము, బడాబాయ్, సిరాజ్, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షునిగా అలహార్



**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షులుగా అలహర్ను నియమించడం జరిగింది. కావలి పట్టణంలో తెలుగుదేశం పార్టీకి నమ్మకంగా పనిచేసిన అలహార్‌ను గుర్తించిన పార్టీ పార్టీలో సముచిత స్థానం కల్పించాలని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ముస్లిం మైనార్టీ పట్టణ అధ్యక్షునిగా అలహార్ నియమించడం జరిగింది. అనంతరం మైనార్టీ పట్టణ అధ్యక్షుగా నియమించిన అల్వార్ మాట్లాడుతూ.. నా మీద నమ్మకం ఉంచి నాకు ఈ పదవి బాధ్యతలు అప్పజెప్పిన కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అధిష్టానానికి లోబడి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పార్టీ ఆదేశాల మేరకే పని చేస్తానని, ఎక్కడ కూడా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా నీతి, నిజాయితీ నిబద్దతతో పని చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## ఎమ్మెల్యేకి అల్లిక మధు అభినందనలు




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు కొండాపురం మండలం గరిమన పెంట సొసైటీ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన అల్లిక మధు మండల టిడిపి నేతలతో కలిసి అభినందనలు తెలియజేశారు. ఆదివారం వింజమూరులోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ను చైర్మన్ అల్లిక మధు మరియు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మాజీ డైరెక్టర్ యాదవ కృష్ణయ్య మండల మాజీ ఉపాధ్యక్షులు పోల్నేని చంద్రబాబు యూనిట్ ఇంచార్జి రామ్మోహన్ మాజీ సర్పంచ్ ఏలూరు వెంకటేశ్వర్లు పొట్టి పల్లి మాజీ సర్పంచ్ గద్దె రాగయ్య డైరెక్టర్ వేమిరెడ్డి నర్సారెడ్డి వెలుగోటికొండయ్య లతో కలిసి ఎమ్మెల్యేను కలిసి తమ అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలోనే పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను గుర్తించే పార్టీగా వాళ్ళని ఆదరించే ఎమ్మెల్యేగా కాకర్ల సురేష్ నిలుస్తారని వారన్నారు అభివృద్ధికి చిహ్నంగా నియోజకవర్గాన్ని రూపురేఖలు మార్చేందుకు నిరంతరం కృషి చేసే ఎమ్మెల్యే అండదండలతో సొసైటీ మరింత అభివృద్ధి దిశగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండాపురం మండల తెలుగుదేశం నేతలు తదితరులు ఉన్నారు.

## బుజబుజ నెల్లూరులోని వాటర్ ప్లాంట్‌ను పునరుద్ధరించాలి : సీపీఎం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 25వ డివిజన్, బుజబుజ నెల్లూరులోని మిట్ట మీద ఉన్న వాటర్ ప్లాంట్‌ను పునరుద్ధరించాలని సిపిఎం పార్టీ 25 డివిజన్ శాఖ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ సందర్శించి, ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు కే. పెంచల నరసయ్య మాట్లాడుతూ.. దాదాపు 20వేల మంది ప్రజల దాహార్తిని తీర్చే వాటర్ ప్లాంట్ బుజబుజ నెల్లూరు లో నిరుపయోగంగా ఉన్నది. మరమ్మత్తులు చేయక దాదాపు నాలుగు కోట్ల విలువ చేసే ప్లాంట్ తుప్పు పట్టింది. అధికారులకు ఎన్నిసార్లు ఎన్నిసార్లు విన్నవించిన స్పందించలేదు. నెల్లూరు నగర శివారు ప్రాంతమైన బుజబుజ నెల్లూరు నందు ఎక్కువ మంది పేద ప్రజలు నివసించే ప్రాంతం. ఎక్కడ మంచినీటి కోసం ఒక్కో కుటుంబం 1000 రూపాయలు పైనే ఖర్చు చేయాల్సిన పరిస్థితి వస్తున్నది .ఇక్కడ ఉన్న వాటర్ ప్లాంట్‌ను రియల్ ఎస్టేట్ కింద మార్చి, అమ్మాలి అనే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజల యొక్క దాహార్తిని తీర్చే వాటర్ ప్లాంట్‌ను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున స్థానిక ప్రజలను కలుపుకొని ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 25 డివిజన్ శాఖ కార్యదర్శి కే.కృష్ణమూర్తి, సోమవరపు వెంకయ్య, ఏ.తిరుపాల్, యు శ్రీనివాసులు, బాలకృష్ణ, ఆదాం, సుమంత్, గంగాధర్, పెంచలయ్య, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు టౌన్‌లో మెగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్




**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** సామాన్య ప్రజల్లో ధైర్యం నింపుతూ పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచడానికి, జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టే లక్ష్యంగా నెల్లూరు టౌన్ సబ్ డివిజన్ పరిధిలోని ఆరు పోలీస్ స్టేషన్లో మెగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ ఆదివారం ఉదయం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య, టౌన్ డిఎస్పి సింధు ప్రియా ఆధ్వర్యంలో సీఐలు, ఎస్ఐలు, స్పెషల్ పార్టీ సిబ్బందితో కలిపి 350 మందితో ఆపరేషన్ నిర్వహించి మొత్తం 113 బైకులు, ఏడు ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్డన్ సెర్చ్ చిన్న బజారు పరిధిలోని రాజీవ్ గృహకల్ప, ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం దగ్గర నిర్వహించి సరైన పత్రాలు లేని 17 బైకులు, మూడు ఆటోలు స్వాధీనం చేసుకోగా, నవాబుపేట పరిధిలోని ఉడ్ హౌస్ సంఘం దగ్గర ఆపరేషన్ నిర్వహించి సరైన పత్రాలు లేని 16 బైకులు, ఒక ఆటోని స్వాధీనం చేసుకున్నారు. సంతపేట పరిధిలో కప్పాడిపాలెం దగ్గర సర్చ్‌లో భాగంగా సరైన పత్రాలు లేని 20 బైకులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం దర్గామిట్ట పరిధిలోని సారాయి అంగడి సెంటర్ దగ్గర సరైన పత్రాలు లేని 27 బైకులు, వేదయపాలెం పరిధిలోని వైయస్సార్ నగర్ దగ్గర నిర్వహించిన సర్చ్‌లో సరైన పత్రాలు లేని 21 బైకులు, మూడు ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం బాలాజీ నగర్ పరిధిలోని వెలగ చెట్టు సంఘం పరిధిలో సరైన పత్రాలు లేని 12 బైకులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ.. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాలు నివారణ, శాంతి భద్రతలను పరిరక్షణ, అసాంఘిక శక్తుల ఏరివైతే లక్ష్యంగా ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, నేర నియంత్రణ అసాంఘిక కార్యక్రమాల అడ్డుకట్టకి పోలీస్ శాఖ నిర్వహించే కార్డన్ సర్చ్ కార్యక్రమానికి ప్రజలు తమ వంతు సహకారాన్ని అందించాలని తెలియజేశారు. ఈ శోధన ముఖ్య ఉద్దేశం పరారీలో ఉన్న నేరస్థులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం, వెండి, బంగారు వంటి చోరీసుత్తు, అనుమానంగా ఉన్న రికార్డులు లేని అన్ని వస్తువులు, వాహనాలు, అక్రమమద్యం, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదిగ ద్రవ్యాలు వంటివి గుర్తించి స్వాధీనం పరుచుకోవడం ఈ ఆపరేషన్ యొక్క ముఖ్య ఉద్దేశమని ఆమె తెలియజేశారు. అదేవిధంగా జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు కఠిన ఆదేశాలు ఉన్నాయని అధిక్రమించిన వారిపై చట్ట ప్రకారం తెలియ తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. చట్ట వ్యతిరేక చర్యలు అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డైల్ 112/100కు తెలియజేయాలని ఈ సందర్భంగా ఆమె స్థానిక ప్రజలను కోరారు.

# పలు కాలనీలలో దూదేకుల గడప గడప కార్యక్రమం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** గడప గడప దూదేకుల కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కనుపర్తి పాడు, సుందరయ్య కాలనీలో ఉన్న దూదేకుల కులస్తుల ఇంటికి వెళ్లి, వారి సమస్యలు, కొద్దిమంది అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్నారని తెలిపిన మీదట వారి వివరములు అడిగి తెలుసు కొనడం జరిగింది. కుల సర్టిఫికెట్ల సమస్యను పరిష్కరించుటకు గడప గడపకు కార్యక్రమం సందర్భంగా వారికి దూదేకుల సంఘం తరపున కుల సర్టిఫికెట్ అందచేస్తామని లేని వారు తప్పని సరిగా కుల సర్టిఫికెట్ పొందాలని తద్వారా మన దూదేకుల జనాభా ఎంత ఉందో తెలుస్తుంది అని తెలియచేయడం జరిగింది. అలాగే రాష్ట్రంలో 20లక్షల మంది దూదేకుల కులస్తులు ఉన్నారని కానీ ప్రభుత్వ లెక్కలలో కేవలం 452000 మాత్రమే ఉన్నారని, అలాగే నెల్లూరు నగరంలో దాదాపు 25000 మంది దూదేకుల కులస్తులు ఉన్నారని వీరందరి వివరాలు సేకరించి ప్రభుత్వ అధికారులకు నివేదిక ఇస్తామని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షు అధ్యక్షుడు షైక్ సలీమ్, గౌరవ అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా, ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్, నగర ప్రధాన కార్యదర్శి మస్తాన్‌వలి, స్థానిక నూరుభాషా నాయకులు, షేక్ సిద్ద బాబు, షేక్ మస్తాన్, కనుపర్తిపాడు ఖాదర్‌బాషాలు పాల్గొన్నారు.

# గుర్రం జాషువా వీధి బోర్డుల ఏర్పాటు




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని స్థానిక మద్రాస్ బస్టాండ్ రెడ్‌క్రాస్ వీధికి నూతనంగా పద్మభూషణ్ గుర్రం జాషువా వీధి పేరును నామకరణ చేశారు. కౌన్సిల్‌లో కూడా ఆమోదముద్ర వేయడంతో గుర్రం జాషువా గ్రంథాలయ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా పద్మభూషణ్ గుర్రం జాషువా వీధికి సంబంధించి బోర్డులను ఆదివారం ఏర్పాటు చేశారు. అనంతరం గుర్రం జాషువా గ్రంథాలయ కమిటీ అధ్యక్షుడు షేక్‌ఖాసిం మాట్లాడుతూ.. గుర్రం జాషువా వీధి పేరును నామకరణ చేసేందుకు తమకు సహకరించిన మంత్రి నారాయణ, ఎమ్మెల్యే కోటంరెడ్డి, నగర కార్పొరేషన్ కమిషనర్ నందన్, మేయర్ స్రవంతి కలెక్టర్ ఆనంద్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే గుర్రం జాషువా గ్రంథాలయాన్ని మల్టీపర్పస్ గ్రంథాలయంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రం జాషువా గ్రంథాలయ కమిటీ ఆర్గనైజేషన్ కార్యదర్శి కొమ్మల కృష్ణయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు జన్నీ రమణయ్య మాదిగ, డాక్టర్ వేణుగోపాల్, మరుపూరి రత్నం, అండగుంట సుబ్బారావు, పరంధామయ్య, ఖాజా మస్తాన్, షేక్ బాబర్ జాన్, ఎలిజబెత్ రాణి, కృష్ణమనాయుడు పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మహిళలకు మట్టి వినాయకుని ప్రతిమ పంపిణీ




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర్‌లోని 6వ డివిజన్ శ్రీ పాండురంగ అన్నదాన సమాజంలో కొండా ప్రవీణ్ శంకర్ చారిటబుల్ ట్రస్ట్, ముక్కాల ద్వారకానాథ్ మిత్రమండలి సంయుక్తంగా కలసి వినాయక చవితి సందర్భంగా గణపయ్య కానుకను 500 మంది మహిళలకు మట్టి వినాయకుని ప్రతిమను అలాగే పసుపు కుంకుమలతో కూడిన చీరలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి కార్యక్రమాన్ని స్థానిక మహిళలకు 500 మందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ నెల్లూరు అధ్యక్షులు శ్రీధర్, మెడికల్ అధ్యక్షుడు ప్రదీప్, కన్యకా పరమేశ్వరి మాజీ చైర్మన్ శ్రీరామ్ సురేష్ గారు, జ్యోతి ప్రసాద్, 6వ వార్డ్ సుధాకర్, ఐతా భాస్కర్, వీర, తులసి శ్రీకళ, గంగిశెట్టి రాధా, 6వ వార్డు విజయలక్ష్మి, వీర, లైన్స్ క్లబ్ మిత్రులు ఆరవ వార్డు కార్యకర్తలు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## మజ్జిగ చలివేంద్రం భక్తులకు చల్లని ఉపశమనం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** గొలగమూడి రోడ్డుపై భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి ఆరాధనోత్సవాలకు తరలివచ్చిన వేలాది మంది భక్తుల కోసం డివైఎఫ్ఐ, సిఐటియు ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7గంటల వరకు నడిచిన ఈ చలివేంద్రాన్ని భక్తులు విస్తృతంగా వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎంవీ రమణ, సిఐటియు జిల్లా నాయకుడు గోగుల శ్రీనివాసులు, మండల నాయకులు ఓడూరు కృష్ణయ్య, గుండాల ఇరగలయ్య, తుమ్మతాటి వెంకయ్య, బిక్కి రవి, తలారి దేవదానం తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ జాతీయ అగ్రనేత సురవరం సుధాకర రెడ్డి మృతికి సంతాపం

● లోక్‌సత్తా నేత మాలకొండ రెడ్డి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియాకు జాతీయ ప్రధాన కార్యదర్శిగా, 2సార్లు లోక్‌సభ సభ్యునిగా అవిరళ కృషిచేసిన సురవరం సుధాకర రెడ్డి మృతిపై లోక్సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి ప్రగాఢ సంతాపం తెలిపారు. 1942 మార్చి 25న మహబూబ్ నగర్ జిల్లాలోని కొండ్రాపు పల్లి గ్రామంలో జన్మించిన సురవరం సుధాకర రెడ్డి విద్యార్థి ఉద్యమ అగ్ర నేతగా, యువజన నేతగా జాతీయస్థాయిలో కృషి చేసిన మహనీయులు అని కొనియాడారు. దేశవ్యాప్తంగా పేదలు, రైతులు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జీవితాంతం కృషిచేసి తన 83వ ఏట అనారోగ్యంతో మరణించినారని తెలిపారు. భారత కమ్యూనిస్ట్ పార్టీలో అంచెలంచలుగా ఎదిగి జాతీయ ప్రధాన కార్యదర్శిగా 7 సంవత్సరాల పాటు సేవలందించినారన్నారు. తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి సురవరం సుధాకర రెడ్డికి బాబాయి కావడం విశేషం. వారి వారసత్వ లక్షణాలను పునికి పుచ్చుకుని గొప్ప స్థాయికి ఎదిగినారన్నారు. దేశ హితం కాంక్షించి దేశ రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషించినారన్నారు. ఎర్రజెండా చేతపట్టి జీవితాంతం ఉద్యమించిన మహానేతను దేశం కోల్పోయిందన్నారు. నేటి యువత సురవరం సుధాకర్ రెడ్డి ని స్ఫూర్తిగా తీసుకొని దేశ ప్రగతికి ప్రజాస్వామ్య విలువల కొరకు నిరంతరం కృషి చేయాలని కోరారు.

# అలఘునాధుని ఆలయంలో వైభవంగా కళ్యాణోత్సవం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని తూర్పువీధిలో అత్యంత ప్రాచీనచరిత్ర కలిగిన శ్రీదేవిభూదేవిసమేత శ్రీ అలఘునాధస్వామి ఆలయంలో శనివారం 16రోజుల పండుగ సందర్భంగా కళ్యాణ మండపంలో స్వామి,అమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయకమిటీ ఆధ్వర్యంలో అర్చకులు విశ్వనాధం శ్రీనివాసశర్మ వేదమంత్రాలతో స్వామిఅమ్మవార్ల కళ్యాణోత్సవం నిర్వహించారు. ఇటీవల ఆలయం పునర్నిర్మాణంజరిగి 12సంవత్సరాలు పూరత్యఇన సందర్భంగా అత్యంత ఘనంగా మహాకుంభమేళా కార్యక్రమం నిర్వహించిన విషయం తెల్పిందే. అందులోభాగంగా 16రోజుల పండుగను ఘనంగా నిర్వహించారు. అంగరంగవైభవంగా ఈ కార్యక్రమం నిర్వహించగా భక్తులు అధికంగా హాజరయ్యారు. మహిళా భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. సాయంత్రం మహిళలచే సహస్రనామం, విష్ణుసహస్రనామం పారాయణాలు నిర్వహించారు. శ్రీ భారతిసంగీతనృత్య విద్యాలయం ఆర్గనైజర్ కె.అపర్ణాచక్రవర్తి ఆధ్వర్యంలో చిన్నారులచే భక్తిగీతాలాపనలు గావించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని స్వామి,అమ్మవార్లను ,కళ్యాణోత్సవాన్ని తిలకించి తీర్ధప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి నూతన కళ్యాణమండపం నిర్మాణంలో సహకరించిన రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ఆలయకమిటీ ప్రతినిధులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయకమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.



# దేపూరులో ఘనంగా భగవాన్ వెంకయ్యస్వామి ఆరాధనోత్సవం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం దేపూరులో ఉన్న శ్రీశ్రీశ్రీ భగవాన్ వెంకయ్యస్వామి ఆలయంలో ఆదివారం 35వ ఆరాధనోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఆలయకమిటీ ప్రతినిధులు భక్తులకోసం ప్రత్యేక ఏర్పాట్లు గావించారు. ఈ ఆరాధనోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా భక్తి శ్రద్ధలతో నిర్వంచారు. ఉదయం 4గంటలకు సుప్రభాతం, 5గంటలకు స్వామి వారికిపాలాభిషేకం, 5.30గంటలకు పూల అలంకరణ, 6గంటలకు భగవాన్ వెంకయ్యస్వామి వారి సహస్రనామావళి, 6.30గంటలకు స్వామివారి అగ్నిహెూత్రం, 7.30గంటలకు కర్పూరహారతి, తీర్థవినియోగం, 11గంటలకు స్వామివారి అష్టోత్తరనామావళి,12గంటలకు తీర్థవినియోగం, 12.30గంటలకు అన్నప్రసాదవితరణం, సాయంత్రం 6గంటలకు పూజా నైవేద్యం, కర్పూరహారతి, రాత్రి 8గంటలకు అన్నప్రసాదం కార్యక్రమాలు నిర్వహించగా వేలాదిగా దేపూరుతో సహా సమీప గ్రామాలనుండి భక్తులు పాల్గొన్నారు. రాత్రి 10గంటలకు శ్రీకాంత్‌గురువు ఆధ్వర్యంలో దేపూరు భజనబృందంచే పండరిభజన కార్యక్రమం నిర్వహించారు. అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమం కూడా నిర్వహించారు.తెల్లవారుఝామున భగవాన్ వెంకయ్యస్వామి వారి గ్రామోత్సవాన్ని భాజాభజంత్రీలు, బాణాసంచా మోతలతో అత్యంత కోలాహలంగా నిర్వంచగా గ్రామస్థులు నైవేద్యాలు సమర్పించారు. భక్తులు విరివిగా ఈ ఆరాధనోత్సవంలో పాల్గొని స్వామి వారిని సందర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భంగా దివంగత తన్నీరు సీతారత్నమ్మ జ్ఞాపకార్థం భర్త కొండయ్య, కుమారులు నిర్మించిన వాటర్‌ప్లాంటును గ్రామప్రముఖులు నాయుడు భాష్కరనాయుడు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రావిళ్ళ వెంకటేశ్వర్లునాయుడు, కొల్లా ఆదిశేషయ్య, పెంచలనాయుడు, తూమాటి శేషయ్య, దొడ్ల సుమన్, కొమ్మి తిరుపతినాయుడు, రావిళ్ళ ఆదిశేషయ్య, తూమాటి తిరుపతి నాయుడు, వీరపునేని సురేంద్ర, అశేషభక్తజనం పాల్గొన్నారు.

## సూర్యోదయం నుండి మధ్యాహ్నం 3.44 నిమిషాల వరకు చవితి ఘడియలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సూర్యోదయం నుండి మధ్యాహ్నం 3.44 నిమిషాల వరకు వినాయక చవితి ఘడియలు పుష్కలంగా ఉన్నాయని ఈ నేపథ్యంలో ఈనెల 27వ తేదీన జరుపుకుంటున్న వినాయక చవితి పండుగను జరుపుకోవాలని జ్యోతిష శిరో మణి డాక్టర్ జీవీబీ మురళీకృష్ణ తెలిపారు. ఆదివారం ఆయన ఈ పండుగపై ప్రకటన విడుదల చేశారు. ఉదయం 9.41 నిమిషాల నుండి 9:53 నిమిషాల మధ్య పందిళ్ళల్లో గణపతి విగ్రహాలు ప్రతిష్ట చేసుకోవచ్చు అన్నారు. నివాస గృహాల్లో వినాయక వ్రత కల్ప పూజ చేసుకోవాలని ఆయన తెలియజేశారు. సెప్టెంబర్ 7వ తేదీ ఆదివారం సంపూర్ణ చంద్రగ్రహణం ఉన్నందున గణపతి నిమజ్జనం కార్యక్రమాలను సంపూర్ణ చంద్ర గ్రహణానికి ముందు జరుపుకోవాలని జ్యోతిష శిరోమణి సూచించారు.

## ఆపేసా జిల్లా కార్యదర్శిగా రమేష్ సింగ్ ఎన్నిక



**కావలి, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ ఆర్డినేట్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా కార్యదర్శిగా కావలి తాసిల్దార్ కార్యాలయంలో ఏఎస్ఓగా విధులు నిర్వహిస్తున్న రమేష్‌సింగ్ ఎన్నికయ్యారు వీరు గతంలో రెండు పర్యాయాలు వింజమూరులో ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షునిగా గౌడ ఎన్నుకవడం విశేషం తను చేయుచున్న విధుల్లో సమర్థవంతంగానూ నీతి నిజాయితీగా నిర్వహిస్తున్నారు. ఉన్నత అధికారులు వద్ద మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చినందుకు తనకున్న నిజాయితీని బట్టి ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు తను చేసిన కార్యాలయాల్లో ఎక్కడ కూడా రిమార్కు లేకుండా ఉన్నతాధికారుల యొక్క ఆదేశాల మేరకే పని చేస్తూ ఉన్నట్లు తెలిపారు. నా మీద నమ్మకం ఉంచి నాకు బాధ్యతలు అప్పజెప్పిన సక్రంగా నిర్వర్తిస్తామని తెలిపారు.

## రూరల్ డీఎస్పీ కార్యాలయానికి హాజరైన కాకాణి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** అక్రమ మైనింగ్ వ్యవహారంలో పొదలకూరు పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసుకు సంబంధించి హైకోర్టు ఆదేశాల మేరకు నెల్లూరు రూరల్ డిఎస్పి కార్యాలయంలో ఆదివారం మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై పొదలకూరు పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుకు సంబంధించి హైకోర్టు ఆదేశాల మేరకు విచారణ అధికారిగా ఉన్న నెల్లూరు రూరల్ డిఎస్పి కార్యాలయంకు వచ్చి విచారణ అధికారి ముందు హాజరయ్యారని కోర్టు షరతులు విధించి ఉన్నందువల్ల ఈ కేసులకు సంబంధించి తాను మాట్లాడలేనని తనకంటే కూడా మీడియా వారికే ఈ కేసుల గురించి ఎక్కువ తెలుసునని తెలియజేశారు.

## ఎస్‌టీపీని సందర్శించిన కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** స్వచ్ఛ భారత్ మిషన్ అర్బన్ 2.0 కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్దేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ అమలుకై వివిధ అంశాలపై అధ్యయనం చేసేందుకు రాష్ట్ర మున్సిపల్ కమిషనర్లకు తెలంగాణ - తమిళనాడు ప్రాంతాలలో ఐదు రోజుల స్టడీ టూర్ ను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నగరంలో నాగోల్ ప్రాంతంలోని హైదరాబాద్ నగరంలోని అతి పెద్దదైన మురుగునీటి శుద్ధి కర్మాగారంను నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ సందర్శించి వివిధ అంశాలపై అధ్యయనం చేశారు.

## కావలిలో న్యాయ విజ్ఞాన సదస్సు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో కావలి సభ్యులు న్యాయవిజ్ఞాన సదస్సు కావలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఈ.సుధాకర్ స్పెషల్ మెజిస్ట్రేట్ వై. పరుశురాం పాల్గొన్నారు. ప్రజలతో మంచిగా ప్రవర్తన కలిగి జీవించి ప్రతి మనిషి జీవితంలో తప్పు చేస్తారని, ఇక్కడికి వచ్చిన తర్వాత పరివర్తన చెంది మరల బయటికి వెళ్లిన తర్వాత జనజీవన స్రవంతిలో మంచి జీవితాన్ని జీవించాలని, అలాగే ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకొని కుటుంబంతో హాయిగా గడపాలని తెలిపారు. అనంతరం ఇక్కడ రిమాండ్‌లో ఉన్న ఖైదీల ఆహారాన్ని పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్న సుబ్బయ్య, లోక్ అదాలత్ సిబ్బంది జైలు సిబ్బంది పాల్గొన్నారు.

# కంపసముద్రంలో.. కంపు.. కంపు !



- పారిశుద్ధ్యంతో అంతర్గత రహదారులు
- నివాసాల ముందే నిలిచిన వర్షపు నీరు
- డ్రైనేజీ లేక ప్రజల అవస్థలు
- వ్యాధుల బారిన గ్రామస్తులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు

**ఆ గ్రామం పారిశుద్ధ్యంతో నిండి పోయింది. ఎటు చూసినా వర్షపు నీరు అంతర్గత రహదారుల్లో చేరి నివాసాల ముందే నిలిచిపోయింది. డ్రైనేజీ లేకపోవడంతో ఈ పరిస్థితి దాపురించిందని గ్రామస్తులు పదేపదే చెబుతున్న పట్టించుకోవడం లేదని వాపు ఒక తప్పడం లేదు. ఫలితంగా ప్రస్తుత సీజన్లో వ్యాధుల బారిన పడక తప్పడం లేదు. విశేషమేమిటంటే ప్రాథమిక పాఠశాల ముందు కూడా పారిశుధ్యం తాండవిస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. అదే మర్రిపాడు మండలంలోని కంపసముద్రం ఎగవూరు గ్రామం. *వివరాల్లోకి వెళితే..***



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని కంపసముద్రం ఎగవూరు గ్రామం పారిశుద్ధ్యంతో తాండవిస్తోంది. ఇటీవల కురిసిన అడపాదడపా వర్షాల కారణంగా గ్రామంలోని అంతర్గత రహదారులు వర్షపు నీటితో పారిశుద్ధ్యంగా మారి అద్వాన్నంగా తయారయ్యాయి. దీంతో ఆ పారిశుద్ధ్యంను తొలగించకపోవడంతో వాటిపై ఈగలు దోమలు క్రిమి కీటకాలు వాలి గ్రామస్తులను పలు వ్యాధులకు గురి చేస్తున్నాయి. పాలకులు అధికారులు కనీసం బ్లీచింగ్ చల్లిన పాపాన కూడా పోలేదు. దీంతో నివాసాల ముందే మరుగు ఏర్పడి వ్యాధులకు తావిస్తోంది. ప్రత్యేకించి ఆ రహదారుల్లో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. కనీసం వర్షపు నీరు పోయేందుకు కూడా తగు చర్యలు తీసుకోక పోవడంతో రహదారుల్లో మరుగు ఏర్పడి వ్యాధుల బారిన పడక తప్పడం లేదని వాపుతున్నారు. అంతేకాకుండా ఆ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ముందే పారిశుద్ధ్యం తాండవిస్తున్న కనీసం విద్యాశాఖ అధికారులు కూడా పట్టించుకోకపోవడం దారుణమని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ పారిశుద్ధ్యం వల్ల విద్యార్థులు వ్యాధుల బారిన పడక తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు ఆ పాఠశాల ఆవరణంలోనే త్రాగు నీరు భోజనం చేయాల్సి ఉంది. ఇలాంటి తరుణంలో ఆ మరుగు మీద ఉన్న క్రిమి కీటకాలు భోజనం మీద వాలి వ్యాధులకు గురి చేస్తున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాలకులు పట్టించుకోని గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటుగా మరుగును తొలగించి వ్యాధుల బారి నుండి కాపాడాలని కోరుతున్నారు.



# నెల్లూరు టౌన్ హాల్‌లో ఘనంగా ఓనం వేడుకలు

- ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆనంద్
- కాలేజీ అయిపోయిన దశాబ్దం తర్వాత మలయాళంలో మాట్లాడిన కలెక్టర్





**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని స్థానిక టౌన్ హాల్లో మలయాళీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఓనం సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఆనంద్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, హోటల్ అసోసియేషన్ రాష్ట్ర నేత అమరావతి కృష్ణారెడ్డి,టీం గ్లోబల్ వరల్డ్ విజేత సాధికా అన్సారి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ కుల మతాలకతీతంగా ఓనం పండుగను దేశవ్యాప్తంగా జరుపుకుంటారన్నారు. అలాంటి పండుగ నిర్వహించడం ఆనందకరంగా ఉందన్నారు. తన జన్మస్థలం కేరళ అని కాలేజీ సమయంలో మలయాళంలో మాట్లాడామని దాదాపు 10 ఏళ్ల తర్వాత నెల్లూరు టౌన్ హాల్ లో కేరళ ఉద్దేశించి మలయాళం లో మాట్లాడే అవకాశం దక్కిందన్నారు. నెల్లూరు జిల్లాలో కేరళీయులు అనేక సేవా కార్యక్రమాలలో భాగస్వాములుగా ఉన్నారన్నారు. 25 కళా సంఘాల అధ్యక్షులు అమరావతి కృష్ణారెడ్డి మాట్లాడుతూ గత 21 సంవత్సరాలుగా ఓనం పండుగ వేడుకల్లో తాను పాల్గొంటున్నాను అన్నారు. అనేక రంగాల్లో వృత్తుల్లో కేరళీయులు ఉన్నారని వారు ఎంతో నమ్మకమైన వ్యక్తులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మలయాళీస్ వెల్ఫేర్ అసోసియేషన్ టీజీ గోపి ,కార్యదర్శి మధు, ట్రెజరర్ సిద్ధోష్ చైర్మన్ మురుగన్, ఐమా జాతీయ ఎగ్జిక్యూటివ్ సభ్యులు నందకుమార్ ఏపీ అధ్యక్షుడు చాచాపాన్, జాన్సన్, శ్రీ కుమార్ నాయర్, దోర్నాల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
విలేకర్లు కావలెను
తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9000483583

# మొదలైన వినాయక చవితి సందడి

- నెల్లూరులో జోరుగా ఏర్పాట్లు
- బారీ గణనాధుని మండపాల నిర్మాణాలు
- శివాజీ సెంటర్, వేదాయపాలెం, బీవీ నగర్, కాపు వీధి, రామలింగాపురం, నిప్పో తదితర సెంటర్లలో భారీగా ఏర్పాట్లు





**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** తెలుగు ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే అతి ముఖ్యమైన పండుగ అయిన వినాయక చవితికి సంబంధించిన సందడి ఇప్పటికే మొదలైంది. భాద్రపద మాసం శుక్ల చతుర్థి రోజున జరుపుకునే ఈ పండుగ కోసం ఊరూ వాడా, వీధులన్నీ సిద్ధమవుతున్నాయి. ఈ ఏడాది ఆగస్టు 27న వినాయక చవితి జరగనున్న నేపథ్యంలో, భక్తులు, ఉత్సవ కమిటీలు పండుగ ఏర్పాట్లను ముమ్మరం చేశారు.



**విగ్రహాల తయారీలో బిజీబిజీగా కళాకారులు :** నగరాలు, పట్టణాలు, గ్రామాల్లోని కళాకారులు పెద్ద ఎత్తున వినాయక విగ్రహాలను తీర్చిదిద్దుతున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఈసారి మట్టి విగ్రహాల వాడకంపై ప్రజల్లో అవగాహన పెరుగుతుండడం విశేషం. విభిన్న రూపాల్లో, వినూత్న శైలిలో గణనాథుడి ప్రతిమలను తయారు చేస్తూ కళాకారులు తమ సృజనాత్మకతను చాటుతున్నారు.

**మండపాల ఏర్పాటు, నిబంధనలపై దృష్టి :** వాడవాడలా, అపార్ట్మెంట్లలో, కాలనీలలో వినాయక మండపాలు ఏర్పాటు చేసేందుకు ఉత్సవ కమిటీలు సన్నాహాలు చేస్తున్నారు. శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు కూడా అప్రమత్తమయ్యారు. మండపాల ఏర్పాటు, నిమజ్జనం విషయంలో పాటించాల్సిన నిబంధనలపై ఉత్సవ కమిటీలకు సూచనలు చేస్తున్నారు.ముఖ్యంగా పెద్ద విగ్రహ మండపాల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు, డీజే సౌండ్‌పై ఆంక్షలు వంటి విషయాలపై దృష్టి పెట్టాలని అధికారులు కోరుతున్నారు. పండుగ వాతావరణం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. తొమ్మిది నుండి పదకొండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి భక్తులు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. ఈసారి వినాయక చవితికి సంబంధించిన ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. త్వరలోనే గణనాథుడి ఆగమనం ఉంటుందనే ఉత్సాహంతో తెలుగు ప్రజల పండుగ శోభను సంతరించుకుంటున్నాయి.